



# కరపత్రం

SINCE 2014

గురువారం అక్టోబరు 09 2025 సంపుటి :2 సంచిక : 6 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## మేం అడిగిన సీట్లు ఇస్తారా..లేకపోతే: భాజపాకు మిత్రపక్షం వార్నింగ్



2 లో

## సాయుధ దళాల మధ్య సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం: ఐఏఎఫ్ చీఫ్



2 లో

భారతదేశ స్వదేశీ సామర్థ్యాలు, సాయుధ దళాల మధ్య ప్రభావవంతమైన సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణ అని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ పేర్కొన్నారు.

# జోహో మెయిల్‌కు మారిన అమిత్ షా..

## ఈ-మెయిల్ ఐడీ ఇదే!

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశీయ టెక్నాలజీని ప్రోత్సహించడంలో భాగంగా జోహో మెయిల్‌కు మారారు.**

- ఆయన తన కొత్త ఈమెయిల్ చిరునామాను amitshah.bjp@zohomail.in అని ఎక్స్ వేదికగా ప్రకటించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఆత్మనిర్భర్' (స్వదేశీ) స్ఫూర్తిని, దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న పిలుపును అనుసరించి మంత్రులు ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.
- అశ్వినీ వైష్ణవ్ మరియు ధర్మేంద్ర ప్రధాన్ వంటి ఇతర కేంద్ర మంత్రులు కూడా స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహిస్తూ జోహో ప్లాట్‌ఫామ్ సేవలను వినియోగిస్తున్నారు.



పేజి 2లో ▶

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పేజి 2లో ▶

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. వి.నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ బుధవారం రాత్రి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. నవంబరు 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి గెలిచిన మాగంటి గోపీనాథ్ (62) మృతితో ఈ ఎన్నిక అనివార్యమైంది. నవీన్ యాదవ్ ఆ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి, తాజాగా టికెట్ దక్కించుకున్నారు.

## రెండో భార్యను దారుణంగా హతమార్చి..

ఆ ఫొటోలు మొదటి భార్యకు పంపి..

మిగతాది 2లో

## లైఫ్ సర్టిఫికెట్ పేరిట.. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగికి టోకరా



మిగతాది 2లో

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ




2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.

ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. పేజి 2లో ▶

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం



2 లో

## గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడు మృతి.. 30 నిమిషాలు నిలిచిన రైలు..!




2 లో

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

- ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు
- 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి
- గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష



మిగతాది 2లో




తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై హైకోర్టులో వాడివేడిగా వాదనలు జరిగాయి. విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు. ఈ క్రమంలోనే నోటిఫికేషన్? విడుదలకు సంబంధించి స్టే ఇవ్వలేం అని.. నోటిఫికేషన్ యథావిధిగా ఇచ్చుకోవచ్చు అని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. అక్టోబర్ 9వ తేదీన స్థానిక సంస్థలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవోను వ్యతిరేకిస్తూ.. నోటిఫికేషన్ ఇవ్వొద్దు అంటూ పిటీషన్ల తరపు లాయర్లు హైకోర్టును కోరారు. వారి వాదనను తోసిపుచ్చిన హైకోర్టు.. నోటిఫికేషన్?తో సంబంధం లేదని.. నోటిఫికేషన్?పై స్టే ఇవ్వలేం అని స్పష్టం చేసింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం అక్టోబరు 09 2025

# రెండో భార్యను దారుణంగా హతమార్చి..



మొదటిపేజీ తరువాయి

చేవెళ్ల: రంగారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. భార్యను భర్త కిరాతకంగా హతమార్చాడు. చేవెళ్ల మండలం వెంకన్నగూడలో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. వెంకన్నగూడకు చెందిన వానరాశి జంగయ్య హైదరాబాద్‌లో డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య ఉండగానే 15 ఏళ్ల క్రితం రజిత అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలున్నారు. మూడేళ్ల క్రితం భర్త నుంచి రజిత విడిపోయింది. మొదటి భార్యతో వెంకన్న ఉంటున్నాడు. రజిత ఆచూకీ తెలుసుకుని సోమవారం ఆమెను వెంకన్నగూడకు తీసుకొచ్చాడు. గ్రామపెద్దల సమక్షంలో మంగళవారం ఉదయం మాట్లాడారు. ఇద్దరం కలిసి ఉందామని రజితతో జంగయ్య చెప్పగా.. ఆమె అంగీకరించలేదు.

రజితను ఒప్పించేందుకు జంగయ్య యత్నించాడు. అంగీకారం తెలపకపోవడంతో మద్యం మత్తులో ఆమె మెడకు చున్నీ బిగించి హతమార్చాడు. చావలేదనే అనుమానంతో అక్కడే ఉన్న సిమెంట్ రాయితో ఛాతీపై బలంగా కొట్టాడు. ఆ తర్వాత ఫొటోలు తీసి తన మొదటి భార్యకు పంపి.. ఇలా చంపానని చెప్పాడు. అనంతరం గ్రామ సర్పంచ్ నర్సింలుకు సమాచారమిచ్చి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర నేతలు హాజరయ్యారు.

“ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వహించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుంది” అని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించినట్లు సమాచారం.

## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి



దీనిపై ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు.

ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ‘వికసిత్ భారత్’ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# జోహో మెయిల్‌కు మారిన అమిత్ షా..

మొదటిపేజీ తరువాయి

దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న ప్రధాని నరేంద్రమోదీ పిలుపును కేంద్రమంత్రులు అందిపుచ్చుకుంటున్నారు. స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు, డిజిటల్ ఇండియాలో భాగంగా ‘జోహో’ ప్లాట్‌ఫామ్ వైపు మొగ్గుచూపుతున్నారు. అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ ఆ సంస్థ సేవలు వినియోగిస్తుండగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోహో మెయిల్‌లోకి మారిపోయారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు.

“హలో.. నేను జోహో మెయిల్‌కు మారాను. నా ఈమెయిల్ చిరునామాలో ఈ మార్పును గమనించండి. amit-shah.bjp@ zohomail.in% నా కొత్త మెయిల్ అడ్రస్” అని అమిత్ షా తన పోస్టులో రాసుకొచ్చారు. ఇకనుంచి మెయిల్స్ అన్నీ ఈ కొత్త అడ్రస్‌కే పంపాలని చెప్పారు. భారత్‌పై అమెరికా సుంకాల మోత, జీఎస్టీ సంస్కరణల వేళ ప్రధాని మోదీ ‘స్వదేశీ’ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. “భారత్ బలమైన దేశంగా ఎదుగుతున్న వేళ.. కొన్ని సవాళ్లు తప్పవు. అటువంటి సమయాల్లో ‘ఆత్మనిర్భర్’ స్ఫూర్తిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి” అని ఎన్డీయే ఎంపీలకు సూచించారు. ఈ నేపథ్యంలోనే మంత్రులు జోహో సేవలను వినియోగిస్తున్నారు.

లవర్స్‌కు ఓకే.. రెబల్స్‌కు నాట్ ఓకే.. ‘అరట్టై’పై శ్రీధర్ వెంబు ఆసక్తికర వ్యాఖ్యలు

జీమెయిల్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్‌కు పోటీగా జోహో మెయిల్ ను తీసుకువచ్చారు. ఇప్పుడు ఈమెయిల్‌లోకి అమిత్ షా మారగా.. మైక్రోసాఫ్ట్ పవర్‌పాయింట్ బదులు జోహోతోనే కేబినెట్ ప్రజెంటేషన్ తయారు చేసినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. జోహో రూపొందించిన మెసేజింగ్ యాప్ ‘అరట్టై’ని వాడాలంటూ ధర్మేంద్ర ప్రదాన్ ఇంతకుముందు పిలుపునిచ్చారు. ప్రస్తుతం అరట్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ యాప్‌ను విపరీతంగా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. యూజర్ల ప్రైవసీ కోసం త్వరలోనే ‘అరట్టై’లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని జోహో (%గశీష్ట్రశీ%) సహ వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు తాజాగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందులో సమాచార గోప్యతపై పెద్దఎత్తున చర్చ జరుగుతోన్న సమయంలో ఈ స్పందన వచ్చింది.

## గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

## లైఫ్ సర్టిఫికెట్ పేరిట.. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగికి టోకరా

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: లైఫ్ సర్టిఫికేట్ పేరిట నగరంలోని బర్కత్‌పురకు చెందిన ఓ రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. ఆయన వద్ద నుంచి రూ.12.99 లక్షలు కాజేశారు. విశ్రాంత ఉద్యోగి ఇటీవల ఫేస్‌బుక్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంకు లైఫ్ సర్టిఫికేట్ పేరిట ఉన్న ఓ లింక్‌ను క్లిక్ చేశారు. సైబర్ పన్నాగం అని తెలియక.. బ్యాంకు అకౌంట్ వివరాలను అందజేశారు.

అనంతరం బ్యాంక్ లోగో డీపీతో కేటుగాళ్లు వాట్సాప్‌లో ఆయన్ను సంప్రదించారు. లైఫ్ సర్టిఫికెట్ ప్రాసెస్ చేయడానికి అంటూ ఓ ఏపీకే ఫైల్ పంపించి ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. నిజమని నమ్మి ఆయన అలాగే చేశారు. కాసేపటికే ఆయన సేవింగ్ అకౌంట్ నుంచి రూ.12.99 లక్షలు మాయమయ్యాయి. మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడు మృతి.. 30 నిమిషాలు నిలిచిన రైలు..!

మొదటిపేజీ తరువాయి

: హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్తున్న గోదావరి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. రైల్లోని మరుగుదొడ్డిలో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే రైల్వే అధికారులతో ఇతర ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. దీంతో కాజీపేట రైల్వేస్టేషన్‌లో రైలు దాదాపు 30 నిమిషాల పాటు నిలిచిపోయింది.

## శ్రీవారి భక్తులకు అందుబాటులోకి తితిదే 2026 డైరీలు, క్యాలెండర్లు

తిరుమల: తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరులో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, దిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కల్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది. దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికి తపాలా శాఖ ద్వారా డైరీలు, క్యాలెండర్లను పొందే సౌలభ్యం గతంలో మాదిరిగానే కొనసాగుతుందని తితిదే పేర్కొంది. www.tirumala.org, ttdev-asthanams.ap.gov.in వెబ్‌సైట్‌ల ద్వారా పొందవచ్చని తెలిపింది.

## మేం అడిగిన సీట్లు ఇస్తారా..లేకపోతే: భాజపాకు మిత్రపక్షం వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో బిహార్ రాజకీయాలు వేడెక్కాయి . అధికార ఎన్డీయే, విపక్ష మహాగఠ్‌బంధన్ కూటముల్లోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భాజపా మిత్రపక్షం హిందుస్థానీ అవామ్ మోర్చా 15 సీట్లు డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ చీఫ్ జీతన్ రామ్ మాంఝీ కీలక వ్యాఖ్యలు చేశారు.

“మాకంటూ ఒక గుర్తింపు ఉండాలంటే.. గౌరవప్రదమైన సీట్లు కావాలి. మేం 15 సీట్లు డిమాండ్ చేస్తున్నాం. ఆ సీట్లు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయబోం. కానీ ఎన్డీయేలోనే కొనసాగుతాం. నేనేమీ ముఖ్యమంత్రిని కావాలని కోరుకోవడం లేదు. మా పార్టీకి గుర్తింపు కావాలని మాత్రమే ఆరాటపడుతున్నాం” అని జీతన్ రామ్ అన్నారు. దీనిపై భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా ఆయనతో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఆయన బుజ్జగించే ప్రయత్నాలు జరిగినట్లు సమాచారం.

ఎన్డీయే కూటమిలో జేడీయూ, భాజపా , జీతన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్థానీ అవామ్ మోర్చా , చిరాగ్ పాసవాన్ ఆధ్వర్యంలోని లోక్‌జనశక్తి పార్టీ , ఉపేంద్ర కుశ్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌సమతా పార్టీ భాగం. హెచ్ఏఎంకు ఏడు, ఆర్ఎల్ఎంకు ఆరు సీట్లు ఇచ్చేందుకు భాజపా సిద్ధమైనట్లు తెలుస్తోంది. కూటమిలో కీలక పార్టీలైన జేడీయూ, భాజపా సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. చెరో 100 స్థానాల్లో పోటీ చేయొచ్చని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతలుగా బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి . అదే నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది.

## సాయుధ దళాల మధ్య సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం: ఐఏఎఫ్ చీఫ్

మొదటిపేజీ తరువాయి

93వ వైమానిక దళ దినోత్సవంలో భాగంగా ఘజియాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్ లో భాగంగా శత్రు భూభాగంపై కచ్చితమైన దాడులు చేసేందుకు స్వదేశంలో అభివృద్ధి చేసిన ఆయుధాలు అద్భుతమైన పనితీరు కనబరిచాయన్నారు. స్వదేశీ ఆయుధాలు మన విశ్వాసాన్ని వమ్ముచేయలేదన్నారు. కచ్చితమైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిర్ణీత అమలుతో ఏం సాధించవచ్చనేది ఈ ఆపరేషన్‌లో చూపించామన్నారు. వైమానిక దళాన్ని సమర్థమంతంగా ఎలా ఉపయోగించుకోవచ్చో ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. 1948, 1971, 1999తో పాటు బాల్‌కోట్‌లో ఉగ్రవాదుల విధ్వంసం, ఆపరేషన్ సిందూర్‌లలో భారత వైమానిక యోధులు తమ పరాక్రమంతో చరిత్ర సృష్టించారన్నారు. ఈసందర్భంగా వారిని ఉద్దేశిస్తూ.. మనం దేశ గౌరవానికి సంరక్షకులమన్నారు. వైమానిక దళ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అవసరమైతే మరింత శిక్షణ తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ నేపథ్యంలో ఆపరేషన్ సింధూలో భాగంగా అక్కడి భారతీయ పౌరులను తిరిగి తీసుకురావడంలో వైమానిక దళం పాత్రను ఆయన అభినందించారు.

## కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

# మేడ్చల్ రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మెదక్ జిల్లా నిజాంపేట్ కు చెందిన కొమ్మాట ఎల్లం అనే వ్యక్తి మేడ్చల్ పారిశ్రామిక వాడ ప్రాంతంలో జాతీయ రహదారిని దాటుతుండగా, హైదరాబాద్ నుంచి మేడ్చల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో కిందపడిపోయిన ఎల్లం పైనుంచి లారీ చక్రాలు వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ట్యాగ్స్

# ఆధార్ సేవల పేరుతో కామన్ సర్వీస్ సెంటర్ దోపిడి!



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గంలో ఆధార్ సేవల పేరుతో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు శంకర్ అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. జనవరి 16న మేడ్చల్ కి చెందిన కన్నయ్ లాల్ తన కోడలు పీనా కొత్త ఆధార్ కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే రూ. 10 వేలు అధికంగా తీసుకున్నారని బాధితులు తెలిపారు. ఈ నిర్వాహకుడి ధన దాహానికి ఎంతో మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై MRO కి ఫిర్యాదు చేశారు.

# మేడ్చల్ మెడిసిటీలో

» ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మేడ్చల్ లో అక్టోబర్ 4 నుండి 10 వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. విపత్తులు, ఆపదల సమయంలో మానసిక ఆరోగ్యం అందించడంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా వైద్యులు స్కిర్టులు ప్రదర్శించి, వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే, ఆపద సమయాల్లో మానసిక రోగులకు ప్రాథమిక చికిత్సపై ప్రత్యేక కార్యశాల నిర్వహించారు.

# మేడ్చల్ మున్సిపాలిటీ ముందు



» గిర్మాపూర్ ప్రజల ధర్నా
» రోడ్డు పనులు పూర్తి చేయాలి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ లోని హౌసింగ్ బోర్డ్ నుండి లైబ్రరీ వరకు రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో గిర్మాపూర్ గ్రామస్తులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఆర్టీసీ బస్సులు రాకతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గిర్మాపూర్ గ్రామస్తులు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

# ఓటు హక్కు బలమైన శక్తి

» మేడ్చల్ కాంగ్రెస్ DCC




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం ఓటు చోరీ, సంతకాల ప్రచార అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జు బండి రమేష్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీయడానికి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.

# విడాకుల సంబరంలో బంగారు కేక్ కట్










» పాలతో స్నానం చేయించిన తల్లి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణలో ఒక వ్యక్తి తన విడాకులను వినూత్నంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. భార్యతో విడిపోయి ఇంటికొచ్చిన కొడుకుకి తల్లి పాలతో స్నానం చేయించి, కొత్త బట్టలు తొడిగించింది. అనంతరం, 'హ్యాపీ డివోర్స్' అని రాసి ఉన్న, 120 గ్రాముల బంగారం, 18 లక్షల నగదుతో అలంకరించిన కేకును కట్ చేశాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రిట్ వేసిన

» కొమిరెడ్డి విజయ్ ఆజాద్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధత నేపథ్యంలో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు తీర్పు కోసం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈనెల 8న వెలువడే హైకోర్టు తీర్పు స్థానిక ఎన్నికల భవితవ్యాన్ని నిర్దేశించనుంది. కోరుట్లకు చెందిన న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్, బీసీ రిజర్వేషన్ల పెంపును సమర్థిస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

# ఐదుగురు పేదలకు ఆర్థిక సహాయం అందించిన



» కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**గాజెంగి మహేశ్వర్ కరపత్రం మెటుపల్లి**
కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఐదుగురు పేద కుటుంబాలకు మొత్తం రూ.6,60,000 విలువైన ఐదు ఎల్ఓసిలను అందజేశారు. మసిరా ఫిర్దోజ్, బొంత ప్రకాష్ కి ఒక్కొక్కరు రూ.2,00,000, కొమ్ముల రాజారెడ్డి కి రూ.1,10,000, గడ్డం ఆశన్న, సురుకంటి రాజు ఇద్దరికీ రూ.75,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.

# ఆటో యూనియన్ నూతన అధ్యక్ష కార్యవర్గానికి



» మెటుపల్లి ఎస్సై సన్మానం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి పట్టణంలో బుధవారం, ఆటో యూనియన్ మెట్ పల్లి నూతన అధ్యక్షులుగా గుగులావత్ శివలాల్ నాయక్, జనరల్ సెక్రెటరీగా రంగు సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ ఎన్నికైన సందర్భంగా, మెట్ పల్లి బస్ డిపో ఆటో చౌరస్తా అసోసియేషన్ వద్ద మెట్ పల్లి ఎస్.ఐ శ్రీ రాజు నాయక్ వారిని శాలువతో సన్మానించి బుధవారం అభినందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్, డ్రైవింగ్ నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ ను సక్రమంగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

# అందుబాటులోకి టీటీడి క్యాలెండర్లు, డైరీలు

**కరపత్రం తిరుమల,అక్టోబర్8**
తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎంపిక చేసిన ప్రాంతాల్లో, తితిదే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే తెలిపింది. తిరుమల, తిరుపతిలోని దేవస్థానం పరిపాలనా భవనాల ఎదురుగా ఉన్న సేల్స్ కౌంటర్, శ్రీ గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలోని ధ్యాన మందిరం, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాలు, తిరుచానూరు లో ఉన్న తితిదే పబ్లికేషన్ స్టాల్సలలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, హైదరాబాద్లోని హిమాయత్నగర్, జూబ్లీహిల్స్ శ్రీవారి ఆలయాల్లో, బెంగళూరు, ఢిల్లీ, ముంబయి, వేలూరు, రాజమండ్రి, కర్నూలు, కాకినాడ, నెల్లూరులోని తితిదే కల్యాణ మండపాల్లో 2026 సంవత్సరం క్యాలెండర్లు, డైరీలను భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తితిదే వెల్లడించింది. దేవస్థానం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్న వారికి తపాలా శాఖ ద్వారా డైరీలు, క్యాలెండర్లను పొందే సౌలభ్యం గతంలో మాదిరిగానే కొనసాగుతుందని తితిదే పేర్కొంది.

# పోతలింగన్న ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 08:**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ బుధవారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని పోషమ్మ గుడి ఆవరణలో నిర్వహించిన పోతలింగన్న ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మనాలి ఠాకూర్ దేవుడి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో పౌర సదుపాయాలు, ఆలయ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మనాలి ఠాకూర్ ఈ సందర్భంగా స్థానిక భక్తులు, మహిళలు, యువతతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి అభిప్రాయాలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. బసంత్ నగర్ ప్రాంత ప్రజల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల విషయాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పాలకుర్తి మండలంలోని ప్రజల విశ్వాసానికి, సాంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, ప్రాంతీయ ఉత్సవాలు ఆధ్యాత్మిక వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం తమకు గౌరవంగా భావిస్తున్నట్లు మనాలి ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ అల్వాల్ బొల్లారంలోని అయ్యప్ప దేవాలయంలో 19 మంది అయ్యప్ప మాలలు వేశమని తెలిపిన

– బస్వాపూర్ మల్లన్న గుట్ట అయ్యప్ప మాల ధరణ సాములు







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మాసాయిపేట అక్టోబర్ 8**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కు చెందిన పలువురు భక్తులు బుధవారం అయ్యప్ప మాల ధరించామని తెలిపిన బస్తాపూర్ మల్లన్న గుట్ట అయ్యప్ప మాలధరణ స్వాములు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ అల్వాల్ బొల్లారంలోని అయ్యప్ప దేవాలయంలో 19 మంది అయ్యప్ప మాల ధరించడం జరిగిందని. 41 రోజులపాటు స్థానిక బస్వాపూర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద దీక్ష చేపడతామని స్థానిక గురుస్వామి మల్లేశం ఆధ్వర్యంలో అయ్యప్ప మాల స్వీకరించిన భక్తులు ప్రతిరోజు స్వామి వారికి నియమ నిష్టలతో విశేష పూజలు నిర్వహిస్తామని ప్రతిరోజు ఉదయం రాత్రి వేళలో ప్రత్యేక అయ్యప్ప పూజల నిర్వహించి 41 దినమున రోజులలో భక్తుల కోరిక మేరకు వారి యొక్క గృహ సాముదాయమే కానీ మల్లన్న గుట్ట వద్దైన పూజలు నిర్వహిస్తూ రాత్రి వేళలో అల్పాహారం నిత్యం మధ్యాహ్నం ఒక్క పూట భోజనం చేసి దీక్ష పూర్తి కాగానే కేరళలో వెలసిన శ్రీ శబరిమలై అయ్యప్ప స్వామి నీ దర్శకుని వేసుకున్నటువంటి మాలను భక్తుల కోరికల మేరకు వారికి ఇష్టమైనటువంటి దేవాలయాలు మాలాధారణ తీసివేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలోమల్లేష్ గురుస్వామి,రాజయ్య ,గురుస్వామి, ఆగం రవీందర్ గౌడ్ గురు స్వామి,లక్ష్మణ గురు స్వామి,శ్రీనివాస్ యాదవ్,స్వామి,సాయిబాబా,రవితేజ ,పరమేశ్వర ,నరేష్ సింగ్ ,రాజు ,సాయిగౌడ్ ,నవీన్,నిరంజన్ ,సదాశివ ,భరత్ , భాను,సుధాకర్ ప్రణయ్,అంకిత్ తదితరులు పాల్గొన్నారు

# రాజన్న దర్శనాలు నిలిపేస్తే ఆందోళనలు తప్పవు

– పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపివేయలేదని వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని అన్నారు. ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, కట్కం శ్రీనివాస్. రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి








**- రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**- సమాచార హక్కు చట్టం అమలుపై పీఐఓ, ఏపీఐఓలకు అవగాహన**

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది? చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలని తెలిపారు. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులను అభినందించిన కేంద్ర మంత్రి, ప్రభుత్వ విప్



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేద ప్రజలకు 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లు చేసి రికార్డు సృష్టించిన వైద్యులను, సిబ్బందిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎక్స్ వేదికగా అభినందించగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఫోన్ ద్వారా వైద్య సిబ్బందిని అభినందించి, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెంట్ పెంచలయ్య కు సూచించారు.

## లైన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ.



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 8**
అంతర్జాతీయ లైన్స్ క్లబ్ వ్యక్తిగత సేవ దినోత్సవం సందర్భంగా రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ సభ్యులు పలు రకాల వ్యక్తిగత సేవలు నిర్వహించారు .కొత్త యాస్ వాడలోని ప్రాథమిక పాఠశాలలో లైన్ లేడీ బొంగోని భాగ్య లైన్ పరశురాములు దంపతులు మూడు, నాలుగు, ఐదు, తరగతుల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వి .సంధ్యారాణి పాల్గొన్నారు

# పెయింట్ డబ్బాలు తెమ్మని విద్యార్థినిలపై ఒత్తిడి

**- క్రమశిక్షణ పేరిట పేరిట ప్రిన్సిపాల్ కొత్త విధానం**
**- పై అధికారుల అనుమతి లేకుండానే సొంత నిర్ణయాలు**
**- మీడియా రంగ ప్రవేశంతో రంగు డబ్బాల నిలిపివేత**
**-చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు**








**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ రెండో బైపాస్ రోడ్ గల ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలకు బతుకమ్మ, దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే.. సెలవులకు వెళ్లిన విద్యార్థినిలు సరైన సమయానికి పాఠశాల కళాశాలకు చేరుకోకపోవడంతో, ఆలస్యంగా ఎవరైతే పాఠశాల, కళాశాలకు చేరుకుంటారో అటువంటి వారు ఒక్కొక్కరు ఒక పెయింట్ డబ్బా 80 రూపాయల పైబడి ఎవరి స్తోమతను బట్టి వారు కొనుగోలు చేసి తీసుకురావాలని ప్రిన్సిపాల్ ఒత్తిడి చేసినట్లు, విద్యార్థినిలు బుధవారం కళాశాల ముందు మీడియా ప్రతినిధులకు తెలిపారు. పాఠశాల, కళాశాలకు చేరుకుంటున్న ఒక్కో విద్యార్థిని బ్యాగులో పెయింట్ డబ్బా తీసుకొని రావడంతో అక్కడున్నవారు ఒకింత ఆశ్చర్యానికి గురి కావలసిన పరిస్థితి నెలకొంది. ఇదే విషయమై కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనురాధను ఫోన్లో వివరణ కోరగా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చడం కోసమే పెయింట్ డబ్బా తేవాలని తెలపడం జరిగిందని, ఆయా పెయింట్ డబ్బాలోని కలర్లతో వారి క్లాస్ రూమ్ హాస్టల్ రూమ్ లో గోడలపై వివిధ ఆకృతులతో కూడిన బొమ్మలు వేసుకోవడానికి ఉపయోగించే విధంగా ఉంటుందని, వారిలో ఆలస్యంగా రావద్దనే భావన నెలకొంటుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవర్చడానికి అధ్యాపకులు చెబుతున్న చదివే గొప్ప నిదర్శనమని, అది కాకుండా ఉన్నతాధికారుల నిర్ణయాలు తీసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ విద్యార్థినులను పెయింట్ డబ్బాలు తెమ్మనడం, క్రమశిక్షణల పేరిట విద్యార్థులపై ఒత్తిడి అరాచకం చేయడం ఎంతవరకు సమంజసమని, విద్యార్థుల తల్లిదండ్రులతో డబ్బులు ఖర్చు పెట్టించడమే క్రమశిక్షణనా అని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఏది ఏమైనా ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి...

# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో రికార్డ్

**- 24 గంటల్లో 20 ఆపరేషన్లు**
**- వైద్యులను అభినందించిన సూపరిండెంట్ పెంచలయ్య**





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో సారి వైద్యులు రికార్డు సృష్టించారు. 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. అందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్లు ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2 , ఆర్థో ఆపరేషన్ ఒకటి ఉన్నాయి. ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి ,పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్,మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్,కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి,అనసూయ, బ్లోసమ్ తో పాటు సిబ్బందిని ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య అభినందించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని సేవలు రోగులకు అంకిత భావంతో అందించాలని వైద్యులకు సూచించారు.

# వేములవాడలో అంతర్గత రోడ్లు అధ్వానం







**- గుంతలమయమైన రహదారులు**
**- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు**
**- మరమ్మత్తులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంతర్గత రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. రహదారులన్నీ గుంతల మయంగా మారడంతో వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ గుంతలు పడి వర్షం నీరు నిలిచి బురదమయంగా మారాయి. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి కోరుట్ల రోడ్డు కమాన్ వరకు, సుభాష్ నగర్ రోడ్డు, రెండవ బైపాస్ వినాయక దేవాలయం ముందు, తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద, మొదటి బైపాస్ లో అక్కడక్కడ రోడ్లన్నీ గుంతల మయంగా మారి వాహనదారుల ప్రాణాల మీదికి వస్తున్న అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. గతంలో రెండవ బైపాస్ వినాయక దేవాలయం ముందు వృద్ధ దంపతులు నీరు నిలిచిన గుంతలో పడి చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. అప్పుడు స్థానిక ఆర్ అండ్ బి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మరమ్మత్తులు చేయడానికి హడావిడి చేశారే తప్ప ఇప్పటివరకు ఆ రోడ్డును బాగు చేయలేదు. ఆ గుంతల రహదారుల్లో ప్రజలు నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల మధ్య సమన్వయ లోపంతోనే రహదారుల మరమ్మత్తుల పనులు కొనసాగడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**- ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 08:**
వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు సూచించారు. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా రామగుండం కమిషనరేట్ లోని గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ హరి శేఖర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది హెల్మెట్ లేని వాహనాలను ఆపి వాహన దారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. టు వీలర్ ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడే హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకుంటానని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ లేకపోవడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణాపాయం జరుగుతుందని వారికి సీఐ రాజేశ్వరరావు సూచించారు.

# గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

**- ఆవుల రాజిరెడ్డి**



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 8**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం యశ్వంతరావు పేట గ్రామంలో అక్టోబర్ 2 మహాత్మా గాంధీ దినోత్సవం రోజున గ్రామంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహ విధ్వంసం జరిగినది తరువాత నూతన విగ్రహ ప్రతిష్టాపన జరగడంతో బుధవారంనాడుయశ్వంతరావుపేట్ గ్రామాన్నిసందర్శించి నూతన గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని దేశానికి చేసిన సేవలు స్వాతంత్ర ఉద్యమంలో పోషించిన పాత్రను కీర్తిస్తూ నివాళులు అర్పించడం జరిగిందని ఈరోజు భారతదేశంలో శాంతియుతంగా ఉన్నది అంటే మహాత్మా గాంధీ వాళ్ళని అని దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముఖ్య కారకుడే నా మహాత్మ విగ్రహాన్ని కొంతమంది ఉండగలు మద్యం సేవించి ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడం నవ సమాజానికే సిగ్గుచేటని అక్టోబర్2 తేదీన ఆయన జయంతి నీ దేశవ్యాప్తంగా జరుపుకున్నటువంటి రోజున మద్య మాంసాలు బందు చేయడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమని గాంధీ జయంతి అక్టోబర్ 2న విజయదశమి కావడంతో మద్యం మాంసం దొరకపోవడంతో అడ్డగోలుగా ఎటువంటి అనుమతులు లేకున్నటువంటి గ్రామాలలో వెలిసినటువంటి బెల్టు షాపులలో మద్యం సేవించి గాంధీ జయంతి రోజున మధ్య మాంసాలు పోవటంతో మద్యం మత్తులో ఉన్న యువకులు ఆవేశాలకు పాల్పడి గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగిందని వారిని చట్టపరంగా కఠినమైన శిక్షను చట్టం విధించాలని మునుముందు ఇలాంటి సంఘటనలు పునా వృత్తం కాకుండా పోలీస్ సిబ్బంది చూసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి పలు గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 08:**
రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ ఇందిరానగర్-1 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం సందర్భంగా త్రాగే నీరు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సీఈవో అనిత, ఏఎన్ఎం శారద, అంగన్వాడీ టీచర్ రజిత, ఆశ, మమత, ఆయా అరుణ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.